ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం*

Date=21-3-70=D.C

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112/30

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	సమావం ద్వారా
ఒక నెలకు	3–75	4–35	4–90
మూడు నెలలకు	11–00	13–00	14–50
అర్ధ సంవత్సరానికి	21–50	25–50	28–50
సంవత్సరానికి	42–00	50–00	56–00

విచారాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

అనేక నమూనాల్లో పెండ్లికుమార్తెల అందమైన చీరెలు ప్రఖ్యాతిగాంచిన బనారస్ చీరెలకు పెట్టిందిపేరు స్టాక్స్
DAYAL'S TILAK ROAD HYDERABAD
తిలక్‌రోడ్. - (అబిడ్స్ కార్నర్)
హైదరాబాద్-ఫోన్: 45975
(Khan & Sons)

సంపుటి : 10 సంచిక 167 * సికిందరాబాద్ 21—3—1970 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

ప్రభుత్వోద్యోగులతో సమంగా మున్సిపల్ సిబ్బందికి వేతనాలు

పే స్కేళ్ళ సవరణకు నిర్ణయం
గైకొన్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

మూడేండ్లపాటు అదనపుఖర్చులో సగభాగం రాష్ట్రప్రభుత్వం భరిస్తుందని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్రంలోని మున్సిపల్ సిబ్బందివేతనాల స్కేళ్ళు ప్రభుత్వ సిబ్బంది వేతనాల స్కేళ్ళతో సమానంగా ఉండేట్టుగా సవరించడానికి నిర్ణయం గైకొన్నట్టు ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నేడు విధానసభలో ప్రకటించారు.

ఈ వేతనాల సవరణవల్ల అదనంగా అయ్యే ఖర్చులో సగభాగాన్ని మూడేండ్ల పాటు ప్రభుత్వం భరించగలదని ముఖ్యమంత్రి తెలిపారు.

తొలి మూడేండ్లపాటు మొత్తం ప్రభుత్వం భరించవలసిన అదనపు ఖర్చు 75 లక్షల రూపాయల మేరకు ఉండగలదు.

మున్సిపల్ సిబ్బంది వేతనాల స్కేళ్ళ సవరణకు ఉత్తర్వులు జారీ అవుతున్నట్టు ఆయన తెలిపారు.

వేతనాల స్కేళ్ళ సవరణకై మున్సిపల్ సిబ్బంది చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. గత జూన్ లో ప్రభుత్వసిబ్బంది వేతనాలను సవరించిన పిదప మున్సిపల్ సిబ్బంది వేతనాలను దానితో పోల్చలేదు.

మున్సిపల్ సిబ్బంది వారికి తోడ్పడడానికుల అవకాశాలను అన్వేషించేందుకై ప్రభుత్వం ఒక కమిటీని నియమించగలదని ముఖ్యమంత్రి అన్నారు

ఎన్.జీ.వో.లు, టీచర్ల ప్రతినిధులు నేడు ఉదయం తనను కలుసుకున్నారనీ, తిరిగి నేటిరాత్రి కలుసుకోగలరని ముఖ్యమంత్రి తెలిపారు. వారితో చర్చలలో అంగీకారానికి గలదని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సభలోని అన్ని వర్గాలవారికి సిబ్బందిపట్ల సానుభూతి ఉన్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

శాసనసభ్యులు, రాష్ట్రమంత్రులు, ప్రధాన కార్యాలయం సిబ్బంది శాఖల పద్దులపై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు.

కోత తీర్మానాలను త్రోసి పుచ్చి పద్దులను సభ ఆమోదించినది.

రానున్న రెండు లేక మూడు వారాలలో రాష్ట్ర వాలువ ప్రణాళికకు జాతీయాభివృద్ధి మండలి తుది రూపం కల్పించవలదని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే శని ఆది వారాలలో దేశ రాష్ట్ర వార్షిక ప్రణాళికపై చర్చించడానికి జాతీయాభివృద్ధి మండలి సమావేశం జరుగుతున్నది.

పరిస్థితులనుబట్టి రాష్ట్రానికి పీలైనంత బృహత్పణాళికకు కొనసాగే రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయగలదని ఆయన అన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు హెచ్చు సహాయం లభించగలదని ప్రధాని ప్రకటించినప్పటికీ, సహాయం పరిమితి, వివరాలు ఇంకా తెలియవలసి ఉన్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర వాలువ ప్రణాళికకు తుది రూపం కల్పించినపిమ్మట దానిని చర్చించడానికై శాసనసభ సమావేశం ఏర్పాటుచేస్తారా అని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రశ్నించగా, అది సాధ్యపడకపోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. అయినా సభ్యులు అవిశ్రాంతం చర్చించగోరితే అన్ని పార్టీలవాయకుల సమావేశాన్ని తాను ఏర్పాటుచేయగలనని ఆయన అన్నారు.

హౌసింగ్ బోర్డు ఇళ్ళ కేటాయింపుల విషయంలో ఇటీవల పై కోర్టు చెప్పిన తీర్పును ప్రస్తావిస్తూ తీర్పుప్రతిని పొందడానికి యత్నిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అది అందినపిమ్మట సభ చర్చించవచ్చునని ఆయన అన్నారు.

ఎవరికీ కక్షిపుచ్చి కాపాడాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ కేసుల గురించి దర్యాప్తునకు ఆదేశించామని వాటిని గురించి తానుఏదీచెప్పడం భావ్యంకాదని ఆయన అన్నారు.

కొన్ని కేసులను అవినీతి నిరోధక శాఖకు, మరికొన్నిటిని సి.ఐ.బికి దర్యాప్తునకై అప్పగించామనీ, మరికొన్ని విజిలెన్స్ కమిషన్ కు నివేదించామనీ ఆయన అన్నారు.

ఎరువుల కేటాయింపు పంపిణీలో అవకతవకలను గురించి శ్రీ రత్నసభాపతి సభలో కొన్ని ఆరోపణలుచేసిన వెంటనే ఆరోపణల పత్రాన్ని తిత్సింబంధమైనశాఖకార్యదర్శికి పంపించామనీ దానికి సంబంధించిన వాస్తవ సమాచారమంతటినీ తనకు నివేదించవలసిందిగా ఆదేశించామనీ ముఖ్యమంత్రి అన్నారు. వివరాలు అందిన పిమ్మట తాను పరిశీలించగలనని ఆయన అన్నారు.

కొన్ని సందర్భాలలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా పూర్తి వివరాలు తెలుపడంలో ప్రభుత్వం విఫలమైనట్లు ముఖ్యమంత్రి ఒప్పుకొన్నారు పశ్నలకు పూర్తి వివరాలతో సమాధానం రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య, శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)

3 నెలల ప్రశాంతత తర్వాత శ్రీకాకుళంలో తిరిగి నక్సలైట్ల దాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

శ్రీకాకుళంజిల్లా పోళ్ళ గ్రామం శివరులోని నాయకమ్మగూడెంలో నక్సలైట్లు నిన్న ఒక మహిళను హత్య చేసి ఆమె సోదరుణ్ణి అపహరించారని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన రిపోర్టులో తెలియచేశారు.

ఏజన్సీ ప్రాంతంలో మూడు నెలల ప్రశాంతత తరువాత నిన్ననే తొలి సారిగా ఇటువంటి సంఘటన జరిగినది.

నక్సలైట్ల నాయకుడు శ్రీ వెంకటపు రత్నం ఇటీవల ఈ గ్రామానికి వచ్చి ఇక్కడ ఉన్న గిరిజనులను తిరిగి తమ పార్టీలో చేరమని కోరినారనీ. అయితే గిరిజనులు దీనికి సమ్మతించలేదని తెలిసినది తమ పార్టీలో చేర్చలేదు.

[illegible] వారికి తోడ్పడడానికుల అవకాశాలను అన్వేషించేందుకై ప్రభుత్వం ఒక కమిటీని నియమించగలదని ముఖ్యమంత్రి అన్నారు

ఇటీవల సమ్మెచేసిన ఉద్యోగులపై చర్యల రద్దుకు కోర్టుఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 20 (యు ఎన్.ఐ)

మార్చి 10వ తేదీ సమ్మెలో పాల్గొన్నందుకుగాను రిజిస్టర్ చేసిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరినీ మళ్ళీ ఉద్యోగాలలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు ఆదేశించినది.

ఉద్యోగాలు తిరిగించడం జరిగిన సందర్భాలలో తిరిగి పూర్వ హోదా ఇవ్వాలనికూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది

చిత్తూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలకు, హైదరాబాద్ జిల్లాకానికి చెందిన ఉద్యోగుల 300 రిట్ దరఖాస్తులపై తీర్పువెలువరుస్తూ, హైకోర్టు పై విధంగా ఆదేశించినది

హైకోర్టు ఉత్తర్వులవల 400 మంది ఉద్యోగులకు మేలు జరుగుతున్నట్లు సంయుక్త కార్యాచరణ మండలి వారు ప్రకటించారు.

గూండా చర్యలను ప్రభుత్వం సహించదు

విధానసభలో వెంకటరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

ప్రభుత్వం గూండా చర్యలను తీక్షణంగా అణచి వెయ్యగలదని హోంమంత్రి శ్రీ జె. వెంకటరావు నేడు విధాన సభలో ప్రకటించారు.

శ్రీ ఎర్రం సత్యనారాయణపై జరిగిన దౌర్జన్యం, బస్సులమీద దాడులు, తదితర సంఘటనలను ప్రస్తావిస్తూ నేరస్తులను తీవ్రంగా శిక్షించగలమని ఆయన అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత శ్రీ పి. రామిరెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించగా మంత్రి పైసమాధానంచెప్పారు.

పాకిస్తాన్‌కు ఇండియా తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 20 (పి.టి.ఐ)

పాకిస్తాన్ వైమానికదళ విమానాలు గత 17వ తేదీన మన గగన పరిధులను అతిక్రమించినందుకుగాను భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది.

హౌసింగ్ బోర్డు సభ్యుల రాజీనామా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

హౌసింగ్ బోర్డులో అనధికార సభ్యులయిన శ్రీ యం. ఆర్. శ్యామరావు, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, శ్రీ టి. నరసింహారెడ్డి తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

ఇళ్ళ కేటాయింపు విషయంలో హైకోర్టు తమను విమర్శించిన దృష్ట్యా, తాము రాజీనామా ఇస్తున్నామని వారు జారీచేసిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఈ విషయంలో దర్యాప్తు జరిపించి నిజానిజాలు వెల్లడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపారీకి మునుస్వామి రాజీనామా

హైదరాబాద్, మార్చి 20

స్వతంత్రపారీకి తాను రాజీనామా ఇస్తున్నట్లు శ్రీ కె. మునుస్వామి నాయుడు రాశారనీ, [illegible] ఇండిపెండెంటు పక్షాలతో [illegible] తమకు [illegible] ఆయన [illegible] శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య, శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)

"జై ఆంధ్ర"

హైదరాబాద్, మార్చి 20

ఒకవేళ సమ్మెలో పాల్గొన్న ఆంధ్ర ఎన్ జి ఓ.ల తొలగింపవల "జై ఆంధ్ర" అనే నినాదంతో వారు సమ్మెను పూనుకోవలసిరాగల దని స్వతంత్రపార్టీ పక్ష నాయకుడు శ్రీ కె. మునుస్వామి నేడు విధానసభలో అభిప్రాయపడారు.

సమ్మెచేసిన ఉద్యోగుల పట్ల పక్షపాతి వైఖరితో వ్యవహరించినందుకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మాణం చేయవలసిందని ఆంధ్ర ఎన్ జి ఓలు ఉద్యమం ప్రారంభించవలసి రాగలదని శ్రీ మునుస్వామి నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే ప్రస్తావించారు.

శ్రీ మాణిక్ రావు (టి యు ఎఫ్) తాను "జై ఆంధ్ర" నినాదానికి హృదయపూర్వకంగా స్వాగతం పలకగలనని ఆయన అన్నారు

ఆర్.టి.సి. డ్రైవర్ పై ఆసిడ్ విసరిన సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

నేడు ఇక్కడ సికింద్రాబాద్‌లో పికెట్ పోలీస్ సమీపంలో ఎవరో కొందరు వ్యక్తులు ఒక ఆర్. టి. సి. బస్సును అప్ డ్రైవర్ పై ఆసిడ్ పోసినారు.

డ్రైవర్ కు కళ్ళలో ప్రమాదం తప్పినదనీ దుస్తులు కాలిపోయినవికాని గాయపడలేదు

ఆసిడ్‌తో నిండిన బల్బును డ్రైవర్ పై విసరి వేసిన దుండగులు పోలీసులు పట్టేలోగా పరారయినారు.

టీచర్ల ప్రతినిధులు, ముఖ్యమంత్రి మధ్య చర్చల వైఫల్యం

హైదరాబాద్, మార్చి 20 (యుఎన్ఐ)

తెలంగాణాలో నాలుగు గంటలుగా సమ్మెచేస్తున్న టీచర్ల ప్రతినిధులకూ ముఖ్యమంత్రికిమధ్య నేటి మధ్యాహ్నం జరిగిన చర్చలు విఫలమైనవి.

తమ వేతనాల స్కేళ్ళను పెంచే విషయంలోనూ జీతాల హెచ్చింపును వెనుకటి తేదీనుండి వర్తింపజేసే విషయంలోనూకూడా ముఖ్యమంత్రి వైఖరి అనుకూలంగా లేదని ఉపాధ్యాయ ప్రతినిధులు ఒక ప్రకటనలో వివరించారు.

ఇటువంటి పరిస్థితిలో సమ్మె కొనసాగించడం తప్పించి మరోమార్గంలేదని ప్రకటనలో స్పష్టంచేసారు.

నాయకుల స్పష్టీకరణ

ప్రభుత్వం ఎటి బేదిరింపు చర్యలకు పాల్పడినా ఉపాధ్యాయులు భయపడడమనే ప్రసక్తిలేదనీ న్యాయమైన కోర్కెల సాధనకోసం నిరవధిక సమ్మె కొనసాగించడం తప్పదనీ తెలంగాణ ఉపాధ్యాయ సంఘాలవారు నేడుప్రకటించారు.

కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రాతిపదికపై గణనీయమైన రీతిలో ఉపాధ్యాయుల వేతనాలను హెచ్చిస్తూ సెప్టెంబరు 25వ పేజీలో

చెన్నారెడ్డి ఇంటిపై బాంబుల దాడి సంఘటనపై దర్యాప్తు

విధానసభలో హోంమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

[illegible] డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇంటిపై జరిగిన వాటుబాంబులవిసరివేత సంఘటనపై హోంమంత్రి శ్రీ వెంకటరావు నేడు విధానసభలో ఒక ప్రకటనను చేస్తూ, పోలీసువారు తీవ్రంగా దర్యాప్తును సాగిస్తున్నారని ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయడం జరుగలేదని తెలిపారు.

బాంబు పేలుళ్ళకు సంబంధించిన వివరాలను హోంమంత్రి తెలిపారు. ఈ సమాచారం అందగానే డివిజన్ నాలు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎ. సి. పి. స్క్వాడ్‌తో సహా పోలీస్ బృందం బాంబులు పేలినచోటికి చేరి వెంటనే దర్యాప్తును ప్రారంభించారని పేలుడు పదార్థాల చట్టం, ఇండియన్ పీనల్ కోడ్‌ను అనుసరించి కేసును నమోదు చేశామని శ్రీ వెంకటరావు వివరించారు.

బాంబుల పేలుడులో చేయికి స్వల్ప గాయం తగిలిన డ్రైవర్ బాజాబుర్యానొద్దీన్‌ను ఆస్పత్రికి పంపి చికిత్సచేయించారని, పోలీసులు జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత గోడమీద రెండు, పోర్టికో పారాపెట్ పై ఒకటి మొత్తం మూడు పేలుడు చిహ్నాలు కన్పించాయని, ఈ పేలుళ్ళవల్ల డాక్టర్ చెన్నారెడ్డి కారువెనుక అద్దం రెండు కిడికీఅద్దాలు, ఒక ఎలక్ట్రిక్ బల్బు పగిలిపోయాయని గోడకూడా కొద్దిగా దెబ్బతిన్నదని హోంమంత్రి వివరించారు. 1969లో మొత్తం 20 బాంబుపేలుళ్లు జరిగాయని, ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు మరొక రెండు కేసులు జరిగాయని హోంమంత్రి అన్నారు.

మంత్రి సమాధానం ఇచ్చిన తర్వాత శ్రీ వి.బి రాజు (టి. యు. ఎఫ్) పోలీస్ కంట్రోలురూమ్ బాంబు పేలుళ్ళ సమాచారం అందిగానే తగు చర్య తీసుకొనడానికి ఉపక్రమించలేదని అన్నారు.

పోలీసులు ఎట్టిజాప్యంలేకుండా పని చేశారని కంట్రోలురూముకు ఈ సమాచారం రాత్రి 2-45 గంటలకు అందినదనీ, ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌కు రాత్రి 3 గంటలకు అందినదని పోలీసులు ప్రమాదస్థలికి 3-15 నిముషాలకు చేరుకొన్నారని హోంమంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ ఎం. మానిక్ రావు (టియుఎఫ్) తాము పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసినప్పుడు ఆ సమాచారాన్ని స్వీకరించడానికి పోలీస్ వర్కర్ ఇన్‌స్పెక్టర్ ఏడునిముషాల తర్వాత ఫోన్ దగ్గరికి వచ్చారని అన్నారు.

ప్రమాద స్థలానికి వచ్చిన ఎ. సి పి తమకు పోలీస్ కంట్రోలు రూమునుండి

ప్రాంతీయ సంఘం అధికారాల విస్తరణ ఉత్తర్వు అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

తెలంగాణాప్రాంతీయ సంఘం అధికారాలను విస్తృతిపరుస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు అమలులోకివచ్చింది.

ఈవివరాన్ని నేడువిధానసభలో ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈఉత్తర్వు మార్చి 9వ తేదీ నుంచి అమలులోకి వచ్చినదనిచెప్పారు.

ఆ తర్వాతి ఎక్కువజాప్యానికు సంబంధించిన కోతి తీర్మానాలపై శ్రీ టి. నరసందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ టి. వి. ఎస్ చలపతిరావు లేచి, రాష్ట్రపతి ఉత్తర్వుయొక్క చెలుపాటును ప్రశ్నించారు.

రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన హక్కులను రాష్ట్రపతి ఉల్లంఘించారని అందుకని ఆఉత్తర్వు చెల్లనేదని డాక్టర్ చలపతిరావు వాదించారు.

ఈ ఉత్తర్వు చట్ట సమ్మతమైనదనీ చెల్లుతుందనీ ముఖ్యమంత్రి వాదించారు.

ఈ సమయంలో అధ్యక్ష స్థానంలో వున్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కోతి తీర్మానాలను ఓటింగుకు పెట్టే సమయంలో పాయింటాఫ్ ఆర్డరు ఉండటానికి విలులేదని త్రోసిపుచ్చారు.

దీనిపై రూలింగు కావాలని డాక్టరు చలపతిరావు పట్టుపట్టగా ఈ విషయాన్ని పరిశీలించిన మీదట తాను తన రూలింగును తర్వాత ప్రకటించగలనని చెప్పారు.

ఫిలిమ్ తారల సంగీతోత్సవం

ఫతేమైదాన్ స్టేడియంలో

22-3-1970 సాయంత్రం 7 గంటలకు

విద్యార్థుల సంక్షేమార్థం ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధిచే నిర్వహించబడుతున్నది.

ప్లాను త్వరితంగా పూర్తవుతున్నాయి
ఆలస్యం నిరాశకు కారణం
త్వరపడి నేడే మీ టికెట్‌ను కొనండి

కిషోర్ కుమార్

మహేంద్రకపూర్

ప్రవేశపు రేట్లు

11వ రాఫిల్ టికెట్లు కొనుగోలు చేసిన వారికి స్పెషల్ స్టాండ్లపై ప్రవేశం లభిస్తుంది.
రూ. 750/-లకు ఎన్‌క్లోసర్ 'ఎ' సోఫాకు ప్రవేశ పత్రం, 1000 రాఫిల్ టికెట్లు
రూ 450/-లకు ఎన్‌క్లోసర్ 'బి' (చైర్)కు ప్రవేశ పత్రం 600 రాఫిల్ టికెట్లు.
రూ 300/-లకు ఎన్‌క్లోసర్ 'సి' చైర్)కు ప్రవేశ పత్రం. 400 టికెట్లు
రూ. 150-/లకు ఎన్‌క్లోసర్ 'డి' చైర్)కు ప్రవేశ పత్రం, 200 రాఫిల్ టికెట్లు.
రూ 75/లకు ఎన్‌క్లోసర్ 'ఇ' (చైర్)కు ప్రవేశ పత్రం. 100 రాఫిల్ టికెట్లు
రూ, 20/-లకు గ్యాలరీకి ప్రవేశ పత్రం 20 రాఫిల్ టికెట్లు.

పైన పేర్కొన్న రాఫిల్ టికెట్లను 29-4-1970 వరకు తిరిగివిక్రయించుకోవచ్చు

అభిమానుల సౌకర్యార్థం దిగువ పేర్కొన్న కేంద్రాలలో ప్రత్యేక సేల్స్ కౌంటర్లను సెట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారు వెలకొల్పారు

సెట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కౌంటర్, లాల్‌బహాదుర్ స్టేడియం, గన్‌ఫౌండ్రి, సికిందరాబాద్, పత్తర్‌గట్టి, అబిడ్‌రోడ్ తాజ్‌మహాలు హోటల్ వద్ద కూడా

విద్యా సంస్థల అధిపతుల నుండి గుర్తింపు సర్టిఫికేట్ తెచ్చిన విద్యార్థులకు 50% ప్రత్యేక తగ్గింపు రేట్లు

కోకాకోలా ఆహ్లాదాన్నిస్తుంది ఫిలిమ్ తారల సంగీతోత్సవం సందర్భంగా స్టేడియం దీపాలంకరణ కోకాకోలా. వారి అనుమతి పొందిన ఉత్పత్తిదారులు శ్రీ కృష్ణా బాట్లర్స్ ప్రై. లిమిటెడ్ సౌజన్యంతో

టికెట్లు, ప్రవేశ పత్రాలను ఈ క్రింది చోట కూడా పొందవచ్చు

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి కార్యాలయం, లేక లాల్‌బహాదుర్ స్టేడియం(ఫతేమైదాన్)వద్ద గల ఆహ్వాన సంఘ కార్యాలయం.

లక్ష్మీభవన్, నాంపల్లి, హైదరాబాద్-1.

కాకూర్ వి. హరిప్రసాద్.
గౌరవ కార్యదర్శి

సౌభాగ్య సంపదలు - ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి లక్ష్యాలు

పంచాంగం

శనివారం, మార్చి 21

వ్యస్తశ్రీ చాంద్రమాన సౌమ్యనామ సంవత్సర ఫాల్గుణశుక్ల చతుర్దశి రాత్రి (తెల్లవారు జామున) గం. 1 49 ని.ల వరకు. తదుపరి పూర్ణిమ. పుట్టిన వారాత్రములు పూర్తి. పర్వం మధ్యాహ్నం గం. 2-24 ని.ల నుండి గం. 4-10 ని.ల వరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛలేఖన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహపతియందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ, శుభకరం కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛలేఖన్‌కూ, బహిరంగ సభలకూ, శుభము

వ్యాపారరంగం:- వండి బంగారములు, స్థానములు, షేర్లు యథాతథముగా నుండును. మా నెలు మా గనింజలు, ప్రత్తి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, 21 మార్చి 1970

బెంగాల్ అశాంతికి చికిత్స

జాగరూకత, ప్రతి అడుగునూ ఎంత పదిలంగా కనినా, తద్వారా వచ్చే పరిణామాలను ముందుగా ఊహించడమూ, అనుకొని అవాంతరాలు అంకురించితే, ఏమి చేయాలనే మీమాంసా, కొంత సాహసం, కొంచెం పిరికితనం,- ఇన్నింటిని రంగరించి, మెలికలు తిరిగిన బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయకుమార్ ముఖోపాధ్యాయ్‌గారు,- చివరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించవలసిన పన్నివేశాన్ని పాదించారు;- ఆయన రాజకీయ నంవిధానం చాలావరకూ అభినందనీయం.

ఒక్కటే వెరసు: అధికార వ్యామోహం మంది విమోచనాన్ని పొందలేదనే సూచనలు ఇంకా బాగాగారంలో శేషం వలె మిగిల్చారు. శ్రీ జ్యోతిబసుగారికి అధికారం కావాలి;- విభిన్న ధ్యేయాలు కావచ్చును;- అజయబాబుగారు కూడా వ్యామోహాన్ని విడవారలేదు;- ఆయన భంగిమాటు చెందడం ఇది రెండవసారి;- రెండు అనుభవాల తరువాత, కొంత కాలంపాటు విశ్రాంతి తీసుకుని, అధికార రాజకీయ ఖేలకు దూరంగా ఉంటే ఆయనకూ, బెంగాల్ రాష్ట్రానికీ మంచిది;- అంతేగాని, అధికారాన్ని సంపాదించడానికి ఆరాటపడితే, శ్రీ బసుగారికీ, ముఖోపాధ్యాయ్‌గారికీ ఆ ఒక్క అంశంలో తేడా ఏముంది?

బెంగాల్‌కు కొంత విశ్రాంతి అవసరం;- అరాచక వాతావరణం,సంఘ వ్యతిరేకుల హింసాకాండ,- తుడిచివేయడానికి ప్రెసిడెంటు పరిపాలన అవసరం;- ఐత్యేయుద్ధ ఛిరమణ శాంతి అవసరం కాదన్నట్టు, అరాచకం మాటుఘణగినా, సంఘ శత్రువులు కొంతకాలం తమ కార్యకలాపాలను విరమించినా, మూలసమస్య హరించిందని సంతృప్తిచెందడం ముమ్మందు ఇంకా హానికర పరిణామాలను ప్రసవిస్తుంది.

శాసనసభ "సస్పెండు" బంది;- డిస్మిస్ కాలేదు;- మార్క్సిస్టులు లేక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రా కాంగ్రెస్ వారు ఆశ పడుతున్నారని వినికిడి;- అదే భావంతో కుడివాదం కమ్యూనిస్టులు ఉన్నారట.

ఆశాంకురం అంతటితో ఆగదు:- ప్రయత్నాలు జరుగుతాయి;- బెంగాల్ జనావళిని ప్రేమించేవారు కొంతకాలం పాటు నిగ్రహం వహించాలి;- 1967 మంది వేటివరకూ బెంగాల్ అనేకవిధాల గాయపడింది;- జనం సేదదేరాలి; గాయాలు మానాలి. ఆరోగ్యం చేకూరాలి

అటు తరువాతగాని జనావళి నిదానంగా ఆలోచించలేరు; ఇంతకాలం జరిగినదేమిటి? ఏపవసంటే ఇదేనా?_ఎవరికి లాభం చేకూరింది? అరాచకతాండవించింది;- ఫలితమేమిటి? వందలాది, నీలారి జనం దన, మాన, ప్రాణాలను కోల్పోయారు; త్యాగానికి ఫలితం ఉండాలిగదా? బూడిదలో పోసిన పన్నీరు ఎవరికి లాభదాయకం?

ప్రెసిడెంటు పరిపాలన ప్రథమ కర్తవ్యం శాంతి భద్రతలకు తిరిగి ప్రాణంపోయడం;- అటు తరువాత అశాంతి మూలకారణాలను గ్రహించి, సోటిని పరిష్కరించడం;- ప్రెసిడెంటు తరపున అధికారాన్ని స్వీకరించినవారు కేవలం శాంతి భద్రతలను కాపాడి, అ తటతో సంతృప్తి చెందే ప్రమాదం ఉంది;- అలా జరిగితే వెనుకటి చరిత్ర పునరావృతమవుతుంది.

కేంద్రం పాలనీ తెలియదుగాని మార్క్సిస్టులను దూరంగా ఉంచి మరొక చౌచౌ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే మూల సమస్యలు ఇంకా భీకరాకారం ధరించి, మార్క్సిస్టుల బలాన్ని ఇతోధికం చేస్తాయి;- రాష్ట్రపతి పరిపాలన విధించిన మరుక్షణం నుండీపదవీ రాజకీయాటలేల ప్రారంభమైతే, జనావళి ఉద్వేగాలు ఎక్కువవుతాయి

కొంత కాలంనుండి బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీ అజ్ఞాతవాసంలో ఉంది;- రెండు విభాగాలూ అదే నీతిలో ఉన్నాయి; అలా ఉండడమే మంచిది.

భావనాపటిమా, ప్రతిభా, జనావళిని సమీపించి, వారిబాధలూ, గాధలూ, సావధానంగా విని, పాలనాయంత్రాంగం పనిచేసే విధానాలలో మౌలికమైన మార్పులు తీసుకురాగలిగే అనుభవం-ఇవన్నీవుండారా ఉన్న పరిపాలకులు శాంతియుత విప్లవాన్ని సాధించగలరు;- అలాంటి వారున్నారు. ఢిల్లీ సెక్రటేరియట్ భవనాలలో కూడా కనబడతారు;- ఐతే,- వారికి రాజకీయ అదినేతల సహకారం లేదు;- అదినాయకులు ఎంతసేపూ బ్రిటిష్‌వారి దొరతనంనాటి సీనియర్ అధికారులను చేరదీసి, వారి సలహాలను గీతా ప్రబోధాలకన్న అమూల్యంగా ఎంచి, అనుసరిస్తారు

యువతరం ఆఫీసరులు చాలా ఉత్సాహంగా, చురుకుగా,- పనిచేసినా, వారిని ఆదరించేవారుడులేరు;- రాజకీయ స్వతంత్రంపచ్చాక రెండు తరాల అధికారులు,ప్రతిభావంతులు. అత్యున్నతం కాకపోయినా,ఉన్నత పదవులలో ఉన్నారు;- పాత కాలం అధికారులకు ఆధునిక సమాజ ప్రేరణలు తెలియవు;- ఇంకా గతకాలంలో జీపిస్తూ, లాలస జీవనానికీ, మనికివేసిన రూల్సుకు అలవాటుపడి, పరిపాలనా దక్షులవలె వ్యవహరిస్తున్నారు.

యువతరం వారు ఎక్కువ సంఖ్యలో పడిమి తరగతి కుటుంబాల నుండి వచ్చారు;- స్వతంత్ర భారతంలో పెరిగారు;- దేశాభిమానం ఉంది; కాని, ప్రతిభ సరూపణకు అవకాశంలేదు;- కనీసం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ, అది నిజం;- ఉక్కు చట్రం ఆఫీసర్లు పాలనా యంత్రాంగంలో ఉన్నత స్థానంలోనూ;- ఒకవంక వారి చిన్నచూపు; మరొకవంక రాజకీయ నాయకుల ప్రోత్సాహ రాహిత్యం- ఉన్నతాశయాలతో అధికార జీవనాన్ని ప్రారంభించిన యువకుడు అనతికాలంలో నిరాశ చెంది,- యంత్రవతిగా కాలక్షేపం చేసే లలితకళను నేర్చుకుంటాడు.

అసలు విషయం ఇది:- పశ్చిమ బెంగాల్ అరాచకాన్ని యువతరం అధికారులు మాత్రమే నివారించగలరు;- ప్రతిభావంతులను ఎంపిక చేయాలి;- రాజకీయనేతల జోక్యం ఉండరాదు;- సముచితస్వేచ్ఛనిచ్చి, అరాచక నిర్మూలనంతో పాటు, సాంఘికన్యాయాన్ని సాధించాలని ప్రోత్సహించాలి.

అజయ్‌బాబువంటి మాన్యులు, ప్రత్యామ్నాయ మంత్రిమండలి ప్రయత్నాలను విరమించి కనీసం 1972 వరకూ ప్రెసిడెంటు పరిపాలన అన్ని విధాలా శ్రేయస్కరమని గ్రహించి, వేరే పనులు చూచుకోవడం వివేకచర్య;-

అజయ్‌బాబు ఇప్పటికే చాలా శ్రమించారు;- అలసట తీర్చుకోవడం అవసరం. అధికార వ్యామోహానికి అంతమనేది ఉండాలి. చిరకాలం రాజకీయాలలో ఉన్నారు; చాలా పదవులు నిర్వహించారు; పోనీ వయోభారమా,- తక్కువకాదు. ఎన్నాళ్ళని?- ఎప్పుడెళ్ళని?

వక్కలెటుతున్నారు. "మధ్యస్థ"మధ్యస్థులువారు;- ఇంకా పలువురు ఉన్నారు;- వారందరూ కలిసి గొడవ చేసినా, రెండుసార్లుచేతులు కాల్చుకున్న అజయ్‌బాబు ఇంతటితో కొంతవి శాంతి తీసుకుంటే, ప్రశాంతమైన ఆలోచనకు బెంగాల్ జనావళికి అవకాశం ఇచ్చినవారవుతారు.

బెంగాల్ సమస్యను వృత్తి రాజకీయవేతలు పరిష్కరించడం అసంభవం; జనం ఉద్రేకాలు కుదుటపడాలి;- బెంగాల్‌ను పీడించేవి రాజకీయ సమస్యలు కావు;- కేవలం సాంఘిక, ఆరిక సమస్యలు;- వాటిని బందూకులు పరిష్కరించలేవు;- బ్రిటిష్ హయాంనాటి సీనియర్ ఐసియస్. ఆఫీసర్లు అసలేపరిష్కరించలేరు;- అయోమయాదర్శాలు మానవాకారం ధరించాయా అనిపించే శ్రీ జయప్రకాశ నారాయణవంటి నాయకులు జాతావరణాన్ని మరింత అధ్వానంచేసి, ఆ తర్వాత ఎవరికీ బోధపడని గంభీర ప్రకటనలను విడుదలచేసారు.

అధమపక్షం రెండు సంవత్సరాల ప్రెసిడెంటు పరిపాలన. పడక కుర్చీ మేధావులుకాని యువతరం అధికారులు, బెంగాల్‌కు చాలా అవసరం;- రాజకీయనేతలు కొంతకాలంపాటు ఆటలపాటల క్లబ్బు వెలకొల్పి రవీంద్ర సంగీతం విని ఆనందించిరాజకీయాలకు దూరంగా ఉండాలి;- అసంభవమే బెంగాలు నిజంగా ప్రేమించే వారు పాటి జనులకు ఆపాటి సహాయం చేయాలి

తెలంగాణా హైస్కూలు విద్యార్థి కార్యాచరణ సమితి ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 2:

తెలంగాణా పై స్కూలు విద్యార్థుల కార్యాచరణ సమితి ఎన్నికలు వారాంతమగూడాలోని సమితి కార్యాలయంలో జరిగాయి

ఈ సమావేశానికి శ్రీ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.

నూతన కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయ్యారు. కన్వీనర్. డి సుదర్శన (సిటికాలేజి) అధ్యక్షుడు మహమ్మద్ జలీల్ ఖాన్, సంయుక్త అధ్యక్షులు పి జనార్దన్ రెడ్డి. ఉపాధ్యక్షులు టి. జయశ్వర్ రావు ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్ సంయుక్త కార్యదర్శి రాజేందర్ సింగ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కె. విజ్జేశ్వర్ రెడ్డి ఇతరులు జె కె మలా మనోహర్ రావు, యం పి షుకూర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు రామారావు, నరసింగారావు, సుభాష్ చంద్రసింగ్, ఆర్ జిలానీ, హారూన్ రషీద్, కృష్ణారెడ్డి. ప్రత్యేక తెలంగాణా పోరాటం జరిగే వరకు విద్యార్థులు విద్యాబోధనం జరుపాలని, తరగతులను బహిష్కరించాలని తెలంగాణా శాసన సభ్యులు మంత్రులు రాజీనామా చేయాలని తీర్మానం లో పేర్కొన్నారు

బంటనగరాలకు చెందిన హైస్కూలు విద్యార్థుల సమావేశం రెపు జరపాలని నిర్ణయించారు.

రాజస్థాన్‌లో క్షామ నివారణ నిధుల దుర్వినియోగం

ఆరోపణలపై దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రికి ప్రధాని లేఖ

న్యూఢిల్లీ మార్చి 20 (పి. టి. ఐ)

కరువుపీడిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు ప్రత్యేకించిన నిధులను రాజస్థాన్ ప్రభుత్వాధికారులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలపై దర్యాప్తుకు ఒక సమితిని నియమించాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు కోరారు.

కరువు నివారణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం కాబట్టి కేంద్రం ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోజాలదని ఆహార, వ్యవసాయ శాఖల సహాయమంత్రి శ్రీ ఏ. పి. షిండే చెప్పారు. దుర్వినియోగం జరిగిన పందర్భాలను గురించి నిర్దిష్టమైన సమాచారమేదైన సభ్యులు అందచేస్తే, వానిని రాజస్థాన్ ప్రభుత్వానికి తెలియజేస్తానని శ్రీ షిండే చెప్పారు.

స్వతంత్రంగా రాజస్థాన్ ప్రభుత్వమే ఈ నిధులను దుర్వినియోగం చేసినది. కాబట్టి వేరే స్వతంత్రంగా దర్యాప్తు కమిటీని నియమించాలని జనసంఘం సభ్యులు ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు కోరారు.

ఈవిషయంపై దర్యాప్తుకోసం ఒక కమిటీని నియమించాలనికోరుతూ రాజస్థాన్ ముఖ్యమంత్రికి ఇటీవల ప్రధాని ఇందిరాగాంధీ లేఖవ్రాసిన విషయం రాజస్థాన్ ముఖ్యమంత్రి దీనికి నిరాకరించిన విషయం నిజమేనా అని శ్రీ బాంకే బిహారీ దాస్ గుచి గుచ్చి అడిగినారు. సహాయ కార్యక్రమాలకోసం కేటాయించిన నిధులు ఈ విధంగా దుర్వినియోగమై పోకుండా నివారించడానికి ప్రభుత్వం ఎమి చర్యలు తీసుకొంటున్నదని ఆయన ప్రశ్నించారు. ఇదేవిషయం మరికొందరు సభ్యులు కూడా అడిగిన ప్రశ్నలకు శ్రీ షిండే సమాధానమిస్తూ ప్రధాన మంత్రి ఇటు వంటి లేఖ వ్రాసినట్లు తెలియదని అన్నారు అయితే దీనిపై సభ్యులు తిరిగి ప్రశ్నల వర్షం కురిపించగా ప్రధాన మంత్రి లేఖలోని కొన్ని భాగాలను శ్రీ షిండే చదివి వినిపించారు. కరువు పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఈ కార్యక్రమాలను అమలు చేసే అధికారులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలపై దర్యాప్తు జరపించాలనీ. ఈ నిధులు కరువుబాధితులకు అందేటంగా చర్యలు తీసుకోవాలనీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఈ లేఖలో రాజస్థాన్ ముఖ్యమంత్రిని కోరారు.

నక్సలైట్ల గాలింపులో ప్రభుత్వదృఢసంకల్పం

ప్రధాన పరిపత్తులో

హోంమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20

హత్యలు దోపిడీలు జరుపుతున్న నక్సలైట్లను గాలించి పట్టుకోవడంలో ప్రభుత్వంతీవ్రప్రయత్నాలలో ఏమాత్రం వెనుకంజ వెయ్యదని నేడు విధాన పరిషత్తులో ప్రకటించారు.

నెల్లూరు జిల్లా తాళ్ళపాలెం గ్రామంలో నక్సలైట్లు ఒక వ్యక్తిని హత్యచేసిన సంఘటనపై జనసంఘం సభ్యులు సర్వశ్రీ వై. సి. రంగారెడ్డి జి. అచ్యుతరామరాజు, వి. రామారావు కె రామచంద్రారెడ్డి (ఇండి) ప్రతిపాదించిన సాంత్వన తీర్మానానికి సమాధానం చెప్పుతూ హోంమంత్రి వేర్లమూలను గాలించడంలో పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

యం. బి. బి. యస్. పరీక్షా ఫలితాలు

HYDERABAD, March 20.

The following are the results of M.B.B.S. (final) examination, held in February/March 1970 of Osmania University

SECOND DIVISION

Roll Nos. 3 5 7 8 9 10 12 14 15 22 23 24 25 27 30 33 34 35 36 41 42 49 50 51 52 55 65 66 70 71 73 79 81 82 86 87 88 95 96 97 98 99.
101 04 13 14 16 17 19 21 23 24 25 26 27 31 32 33 34 35 40 41 44 53 54 55 58 60 61 62 63 68 74 77.

Following have passed in the Group(s) mentioned against their Roll Nos.

Roll No. 6 3 4; 11 2 4; 16 1 4; 17 1 3 4; 18 3; 19 1 4; 20 1; 21 4; 26 3 4; 28 1; 29 3; 31 2; 32 2; 37 1; 39 3; 40 1 4; 43 1 4; 45 3 4; 46 1; 47 1; 48 3; 53 4; 54 1 3; 57 4; 58 4; 61 3; 62 3; 63 4; 68 1; 72 4; 74 4; 75 4; 76 4; 77 1 4; 78 1; 83 4; 84 4; 85 1 4; 89 3 4; 91 3 4; 92 1 4; 93 4.
103 4; 05 1; 11 4; 12 4; 15 1 4; 18 1 4; 22 4; 28 4; 29 1 4; 30 4; 36 4; 37 1 4; 38 1 4; 39 4; 42 3; 43 3; 46 1 3; 51 3 4; 59 1; 64 4; 69 1 4; 70 1 4; 71 4; 72 3 4; 75 3 4; 76 4; 78 4.

Details of Group(s): Group 1—Medicine, Group 2—Surgery, Group 3—Obst. & Gynaecology, Group 4—Ophthalmology.

M:A:

M.A. (Previous) Political Science.

Following have passed:
Roll Nos: 378 79 80 81 82 83 84 85 87 89 90 91 92 94 96.
404 05 06 07 10 11 12 13 14 15 17 18 19 20 24 27 32 35 39 40 43 45 46 51 52 53 54 58 62 67 71 83 97 98.
502 08 11 12 13 14 15 17 22 25.
1382 86.
1847 49 53.
The results of the following Roll Nos. will be be announced later.
Roll Nos: 399.
416 21 48 59 77 78 84 88 93 94 95.
500.
1842 46 48.

M.A. (Previohs) History

Following have passed:
Roll Nos: 618 19 21 22 23 24 27 33 34 39 40 42 47 49 52 60 61 68 70 71 74 75 77 79 80 82 84 85 88 91 92 94 96 98.
700 09 13 15 19 20 21 22 23.
1866 67 70.
The results of the following Roll Nos. will be announced later.
Roll Nos: 636 46 67.
703 17.

M.A. (Previous) Marathi

Roll No. 374 has passed the examination.

M.A. (Final) Linguistics

First Division in order of Merit: Roll No. 1579 Uma Shanker Upadhyaya, 1582 P. S. Vimala, 1581 Vinoda, and 1580 M. Saroja.

M.A. (Final) Hindi

The results of the Roll Nos. 1037 and 1044 which were not announced earlier are now released.

Roll No. 1037 has passed in Third Division and Roll No. 1044 has failed the examination.

నాటకకళలో శిక్షణకు ఏర్పాట్లు

హైదరాబాద్, మార్చి 20

నాటకకళలో ప్రపథమ పర్యాయంగా శిక్షణ పథకానికి రాష్ట్ర సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ తాళూర్ వి హరిప్రసాద్ ఈనెల 17వ తేదీన ఎగ్జిబిషన్ కిబ్‌లో ప్రారంభోత్సవం చేసారు. ఈ పథకాన్ని స్థానిక ఇండియన్ కేపుల్ థియేటర్‌వారు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందిబోయే యాభైమంది యువతీయువకులతో పాటు అనేకమంది హాజరయ్యారు

శిక్షణ ప్రదరినా కార్యక్రమాలకు గాను ఎగ్జిబిషన్ సొసైటీవారు ఒక ఆరు బయలు రంగస్థలాన్ని ఏర్పాటుచేసారని ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి నారాయణ తెలియచేసారు

రాష్ట్రంలో నాటకరంగం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నప్పటికీ నటులలో క్రమశిక్షణ, సమతి, సేవాతత్పరత లేకపోవడంవల్ల వారికి శిక్షణ ఇవ్వడంజరిగినదని క్షేత్ర ప్రచారశాఖ ప్రాంతీయాధికారి శ్రీ కె. రామగోపాలరావు తెలిపారు. విధానాన్ని వ్యక్తం చేసారు.

ప్రారంభంలో ఇండియన్ కేపుల్ థియేటర్ కార్యదర్శి శ్రీ కె. కామేశ్వరిరావు అతిథులకు స్వాగతం చెప్పారు

శిక్షణాసంఘం డైరెక్టరు శ్రీ ఎమ్. మదన్ మోహన్ వందన సమర్పణచేసారు.

సవరణ

"ఆంధ్రభూమి" తేదీ నెల 25వ తేదీ సంచికలో పంచాయతీ ఎన్నికల కార్యక్రమం గురించి ప్రచురితమైన వార్తలలో కొన్నితప్పులు దొర్లినాయి.

ఆవార్తలోని కొన్నివివరాలు సవరించి దిగువ ఇస్తున్నాము. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు 1970 మేనెల 24వ తేదీనుండి జరుగుతాయి.

మొత్తం 16వేల గ్రామాలలో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల కార్యక్రమంపై బడ్జెట్ ప్రకటన వచ్చే మేనెల 4వ తేదీన వెలువడుతుంది.

-సంపాదకుడు.

పేదధనికవర్గాలహక్కులలోని వైరుధ్యాన్ని జడ్జీలు చూడకపోవడం దురదృష్టం

ప్రాథమిక హక్కులకు సుప్రీంకోర్టు చెప్పిన భాష్యంపై ములా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 20 (పి.టి.ఐ)

గోలక్‌నాథ్ కేసుపై తీర్పు చెప్పిన న్యాయమూర్తులలో అనేక సంఖ్యాకులు రాజ్యాంగ ఆశయాలగురించి "దురదృష్ట పరిమైనరీతిలో అన్యాయం" చెప్పినందున మూతన సాంఘిక వ్యవస్థ స్థాపన మార్గానికి అవరోధం ఏర్పడినదని హార్ల మంటలు పడ్డాయి. అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఆనంద నారాయణ ముల్లా అభిప్రాయం ప్రకటించారు.

ప్రాథమిక హక్కులకు సంబంధించి రాజ్యాంగ పరిస్థితిని సుప్రీం చేయవలసి ఉన్నదని ములా భావిస్తున్నారు.

ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించడానికి ప్రభుత్వం భూములను ఆస్తులను స్వాధీనపరచుకోవడానికి అధికారం కల్పిస్తున్న భూమి సంస్కరణ చట్టంలో చేయవలసిన మార్పులు, చేర్పులను సూచించడానికి శ్రీ ములా అధ్యక్షతన కమిటిని నియమించారు. ఆ కమిటీ ఈ నెల 15వతేదీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. రాజ్యాంగ సంబంధమైన విషయాలకు సుప్రీంకోర్టు చెప్పిన అభిప్రాయాలగురించి ఆ నివేదికలో శ్రీ ములా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు

సంక్షేమ రాజ్యస్థాపన ఇప్పుడు మన లక్ష్యం. సంక్షేమ రాజ్యంలో హక్కులు పోగులకు లోబడాయి తప్ప వ్యక్తులకు కాదు. ఆ హక్కులు సైతం సమాజ శ్రేయస్సు దృష్ట్యా పరిహేతుకమైన కొన్ని ఆంక్షలకు లోబడి ఉంటాయి "ప్రాథమిక హక్కులు" పై కాక, "పరిహేతుకమైన ఆంక్షలు" అనే నిబంధనపై ప్రాధాన్యాన్ని కేంద్రీకృతం చేయడమన్నది ప్రధాన మైన వ్యత్యాసం వ్యక్తిపై సమాజ ప్రయోజనాలు అలంకరించుంది పరుజటతో సంబంధం కలిగిన ఏ కేసులోనైనా పరిహేతుకమైన ఆంక్షలు లేవు పంపూర్ణ స్వేచ్ఛ ఉండాలనే యోచన కాలక్రమంలో కలసిపోయిన ఇతానికి సంబంధించిన దేతప్పు, దానిని తీసివేతో డడమన్నప్రస్తక్తే లేదు అని శ్రీ ములా వివరించారు.

సంపద పంపిణీతీరు

సంపద పంపిణీతీరు సక్రమమైనది కాకపోవడమే, దేశంలో ఆరిక అసమానతలకు మూల కారణం. విభిన్న వర్గాలకు చెందిన పౌరుల ప్రయోజనాల మధ్య తుష్టి ఉన్నదినడం నిర్వివాదాంశం. గుత్తాధిపత్యాన్ని చేతిలో పెట్టుకుని ప్రజాప్రయోజనాలకు లేశ కొరకి మంగదనవంతులతో కూడిన వర్గం ఒకవైపు, కటుబట్టలు మీద మరొకవైపు అక్షరాలేని లక్షలాది ప్రజలతో కూడిన వర్గం రెండవ వైపు ఉన్నాయి ఈ యధార్థాన్ని గుర్తించకుండా, అందరూ భారత పౌరులే, అందరి ప్రయోజనాలను సమానంగా కాపాడవలసినదే నని వాదించడం ద్వారా ఈ వైవిధ్యాన్ని పరిష్కరించలేము అని ఆయన చెప్పారు

ఈ ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడితే మనం ఎవరి పక్షాన ఉండాలి అని స్వర్గీయ ప్రధాని నెహ్రూ 1938 వంటి సంవత్సరంలో వేసిన ప్రశ్నను శ్రీ ములా గుర్తు చేసారు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన ఉన్నదని అన్నారు

పేదరికంలో మగ్గుతున్న బలహీన వర్గం నితిగతులను మెరుగుపరిచడానికి ప్రేమణా శాసన నిర్మాణంద్వారా కృషి సాగించాలని ప్రజాప్రతినిధులలో అధిక సంఖ్యాకులు కోరుతుండగా, రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్న ప్రాథమిక హక్కులకు ధనవంతులు, పేదవాడు అనే విభజన లేదనీ. అందరి హక్కులను సమానంగా కాపాడాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారనీ. అనుకూల సమస్యా సారాంశం ఇదేనని శ్రీ ములా వివరించారు.

అందువల్లనే, అట్టి శాసనాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా పరిణమించి కొట్టివేస్తారు

ధనవంతులు,నిరుపేదలుఇరువర్గాలవారి హక్కులలో పరస్పర వైరుధ్యాన్ని వారు గుర్తించనట్టులేదు కొన్ని సందర్భాలలో ధనవంతుల హక్కులను రక్షించడం ద్వారా పేదవారి హక్కులను కాలేయడమే యిద్దాంగా జరుగుతున్నదనే వివరమే వారికి స్ఫురించడం లేదు తత్ఫలితంగా, ఈ అన్యాయపు సాంఘిక వ్యవస్థ యిదాలిదంగా కొనసాగడానికి మార్గాలేవో వెదుకుతున్నారు ఇటీవలి కాలంగా అనేకులలో ఉన్నంతమాత్రాన అన్యాయం న్యాయమవుతుందా అని ఆయన చెప్పారు.

మెజారిటీ జడ్జీల అభిప్రాయం తప్పనో ఒప్పుగానో ఉంటుంది తప్పు అయితే, న్యాయమూర్తులు తమ అభిప్రాయాన్ని పునఃపరిశీలించి, రాజ్యాంగ పరిధిలోనే అసమానతల తగ్గింపుకు యత్నించే శాసనాలను అనుమతించడం అత్యావశ్యకం లేదా వారిఅభిప్రాయం ఒప్పు అయితే, పేదల హక్కులకు ప్రాధాన్యం చూపడానికి రాజ్యాంగ నిబంధనల పదజాలం అనుమతించనదనే అంశం విదితమే ఎవరు సమాజ నిర్మాణం అనే లక్ష్యాన్ని పడికాదరాదనుకున్నటయితే అనేక సవరణలను పరిచయపడం అక్షరాలపూర్తి అవుతుంది. ఐతే గోలక్‌నాథ్ కేసులో తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులు ఈ యధార్థాన్ని గుర్తించకుండా, అందరి హక్కులను సమానంగా కాపాడాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారనీ. అనుకూల సమస్యా సారాంశం ఇదేనని శ్రీ ములా వివరించారు.

అందువల్లనే, అట్టి శాసనాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా పరిణమించి కొట్టివేస్తారు

ధనవంతులు,నిరుపేదలుఇరువర్గాలవారి హక్కులలో పరస్పర వైరుధ్యాన్ని వారు గుర్తించనట్టులేదు కొన్ని సందర్భాలలో ధనవంతుల హక్కులను రక్షించడం ద్వారా పేదవారి హక్కులను కాలేయడమే యిద్దాంగా జరుగుతున్నదనే వివరమే వారికి స్ఫురించడం లేదు తత్ఫలితంగా, ఈ అన్యాయపు సాంఘిక వ్యవస్థ యిదాలిదంగా కొనసాగడానికి మార్గాలేవో వెదుకుతున్నారు ఇటీవలి కాలంగా అనేకులలో ఉన్నంతమాత్రాన అన్యాయం న్యాయమవుతుందా అని ఆయన చెప్పారు.

మెజారిటీ జడ్జీల అభిప్రాయం తప్పనో ఒప్పుగానో ఉంటుంది తప్పు అయితే, న్యాయమూర్తులు తమ అభిప్రాయాన్ని పునఃపరిశీలించి, రాజ్యాంగ పరిధిలోనే అసమానతల తగ్గింపుకు యత్నించే శాసనాలను అనుమతించడం అత్యావశ్యకం లేదా వారిఅభిప్రాయం ఒప్పు అయితే, పేదల హక్కులకు ప్రాధాన్యం చూపడానికి రాజ్యాంగ నిబంధనల పదజాలం అనుమతించనదనే అంశం విదితమే ఎవరు సమాజ నిర్మాణం అనే లక్ష్యాన్ని పడికాదరాదనుకున్నటయితే అనేక సవరణలను పరిచయపడం అక్షరాలపూర్తి అవుతుంది. ఐతే గోలక్‌నాథ్ కేసులో తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులు ఈ యధార్థాన్ని గుర్తించకుండా, అందరూ భారత పౌరులే, అందరి ప్రయోజనాలను సమానంగా కాపాడవలసినదే నని వాదించడం ద్వారా ఈ వైవిధ్యాన్ని పరిష్కరించలేము అని ఆయన చెప్పారు

ఈ ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడితే మనం ఎవరి పక్షాన ఉండాలి అని స్వర్గీయ ప్రధాని నెహ్రూ 1938 వంటి సంవత్సరంలో వేసిన ప్రశ్నను శ్రీ ములా గుర్తు చేసారు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన ఉన్నదని అన్నారు

పేదరికంలో మగ్గుతున్న బలహీన వర్గం నితిగతులను మెరుగుపరిచడానికి ప్రేమణా శాసన నిర్మాణంద్వారా కృషి సాగించాలని ప్రజాప్రతినిధులలో అధిక సంఖ్యాకులు కోరుతుండగా, రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్న ప్రాథమిక హక్కులకు ధనవంతుడు, పేదవాడు అనే విభజన లేదనీ. అందరి హక్కులను సమానంగా కాపాడాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారనీ. అనుకూల సమస్యా సారాంశం ఇదేనని శ్రీ ములా వివరించారు.

అందువల్లనే, అట్టి శాసనాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా పరిణమించి కొట్టివేస్తారు

ధనవంతులు,నిరుపేదలుఇరువర్గాలవారి హక్కులలో పరస్పర వైరుధ్యాన్ని వారు గుర్తించనట్టులేదు కొన్ని సందర్భాలలో ధనవంతుల హక్కులను రక్షించడం ద్వారా పేదవారి హక్కులను కాలేయడమే యిద్దాంగా జరుగుతున్నదనే వివరమే వారికి స్ఫురించడం లేదు తత్ఫలితంగా, ఈ అన్యాయపు సాంఘిక వ్యవస్థ యిదాలిదంగా కొనసాగడానికి మార్గాలేవో వెదుకుతున్నారు ఇటీవలి కాలంగా అనేకులలో ఉన్నంతమాత్రాన అన్యాయం న్యాయమవుతుందా అని ఆయన చెప్పారు.

మెజారిటీ జడ్జీల అభిప్రాయం తప్పనో ఒప్పుగానో ఉంటుంది తప్పు అయితే, న్యాయమూర్తులు తమ అభిప్రాయాన్ని పునఃపరిశీలించి, రాజ్యాంగ పరిధిలోనే అసమానతల తగ్గింపుకు యత్నించే శాసనాలను అనుమతించడం అత్యావశ్యకం లేదా వారిఅభిప్రాయం ఒప్పు అయితే, పేదల హక్కులకు ప్రాధాన్యం చూపడానికి రాజ్యాంగ నిబంధనల పదజాలం అనుమతించనదనే అంశం విదితమే ఎవరు సమాజ నిర్మాణం అనే లక్ష్యాన్ని

తంతి, తపాలా శాఖ

ఆంధ్రప్రాంతపు (సర్కిల్)లో 73 మెకానిక్‌ల (తాత్కాలిక మెకానిక్) ఉద్యోగముల నిమిత్తము దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు పెన్షనేట్ చేసే అవకాశము లేక నిరవధికముగా కొనసాగించే అవకాశము కలదు.

పైన పేర్కొన్న ఉద్యోగములలో షెడ్యూలు కాస్టులకు 13 ఉద్యోగములు, షెడ్యూల్డు ట్రైబ్‌లకు అను ఉద్యోగములు, మాజీ సైనికులకు, ఇతరులకు వారికి 7 ఉద్యోగములు, కేటాయించబడినవి. జీతము రు. 110-4-150-5-175-ఇ.బి-6-205-ఇ.బి-7-240 ఇవికాక కేంద్ర ప్రభుత్వోద్యోగులకిచ్చుటకు అనుమతించబడిన ఇతర భిత్యములుకూడా ఇవ్వబడును.

అప్లికేషన్లు:- ఈ రిక్రూట్‌మెంట్‌కు అర్హత సంపాదించే నిమిత్తం క్రింద పేర్కొన్న పరీక్షలలో ఏదోఒక దానిలో ఉత్తీర్ణులై వుండవలెను

(ఎ) (1) ఎలెక్ట్రికల్/ మెకానికల్/ రేడియో/ టెలికమ్యూనికేషన్/ లేక ఎలక్ట్రానిక్స్‌లో కేంద్రప్రభుత్వంచే గుర్తించబడిన ఏదైనా ఒక టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ నుంచి డిప్లమా, మరియు సాంకేతిక విద్యా రాష్ట్రబోర్డులు ఇచ్చు డిప్లమాలు II కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన ఇండస్ట్రియల్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి మెకానికల్/ ఎలెక్ట్రికల్/ రేడియో టెక్నీషియన్ లలో అప్రెంటిస్ షిప్ సర్టిఫికెట్. వృత్తి విద్యలో శిక్షణనిచ్చే జాతీయ మండలి ఈ పరీక్షలను నిర్వహించి సరిపడ్డ సర్టిఫికెట్‌లను ప్రదానం చేయును. III ఎలెక్ట్రికల్/ఎక్విప్‌మెంట్ మెకానిక్ - రేడియో మెకానిక్ అంశాలలో సెకండ్ గ్రేడ్ సర్టిఫికెట్ కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన ఏడేని ఒక ఇండస్ట్రియల్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఈ సర్టిఫికెట్ పొంది వుండవలెను ఈ పరీక్షలను వృత్తివిద్యలలో శిక్షణనిచ్చే జాతీయ మండలి నిర్వహించి సరిపడ్డ సర్టిఫికెట్‌లను ప్రదానం చేయును.

(బి) డిప్లొమా/సర్టిఫికెట్‌లు కలవారు తగినంత సంఖ్యలో లభ్యం కానిచో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్యమాటిక్స్‌లో మెట్రిక్యులేషన్/హయ్యర్ సెకండరీ/ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పరిగణింపబడుదురు, అవగాహన (ఎ)లోని అర్హతలు ఈ మేరకు సడలింపబడును.

వయస్సు: 1970 జులై 1 నాటికి అభ్యర్థి 18 సంవత్సరముల వయస్సు కలిగి వుండవలెను. 24 సంవత్సరముల వయసు వుండరాదు షెడ్యూలు కాస్టులు షెడ్యూల్డు ట్రైబ్‌ల అభ్యర్థుల విషయంలో ఈ వయోపరిమితి అయిదేళ్ళ మేరకు సడలింపబడును. దరఖాస్తుఫారాలతో పనిపరా చేసే దరఖాస్తుదారులకు సూచనలు అన్న పత్రంలో పేర్కొన్న కొన్ని తదితర విషయాలకు కూడా వయోపరిమితి సడలింపబడును.

సెలక్షన్: షెడ్యూల్డ్ కాస్టులు/షెడ్యూల్డు ట్రైబ్‌లు/మాజీ సైనికులు వీరికి కేటాయించిన ఉద్యోగాల సంఖ్యకు లోబడి డిప్లొమా/అప్రెంటిస్ షిప్ సర్టిఫికెట్/సెకండ్ గ్రేడ్ సర్టిఫికెట్/మెట్రిక్/హయ్యర్ సెకండరీ లేక తత్సమానమైన పరీక్షలలో వచ్చిన మార్కుల శాతం, ప్రతిభి (అభ్యర్థులకు సూచనలు అన్న పత్రంలో ఏడవ పేరాలో పేర్కొన్న స్పోర్ట్సుకు ఇచ్చే బోనస్ మార్కులనుకూడా కలుపుకొని) ప్రాతిపదికగా అభ్యర్థులు కేటాయింపబడుదురు డిప్లొమాలు కలిగి వున్న అభ్యర్థులనుంచి మాత్రమే మొదట ఎన్నిక జరుగును. నిర్దేశిత విద్యార్హతలు లేనిచో పైన సూచించిన విధముగా ఎన్నిక జరుగును.

శిక్షణ: ఎన్నికయిన అభ్యర్థులు 12 నెలలపాటు సిద్ధాంతంలో శిక్షణ మూడు నెలలపాటు ప్రాక్టికల్ ట్రేయినింగ్ పొందవలసి వుండును. శిక్షణ ఇచ్చే కాలంలో నెలకు 80 రూపాయల చొప్పున అలవెన్సు ఇచ్చెదరు. లేనిచో తంతి, తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ (న్యూఢిల్లీ) నిర్ణయించు అలవెన్సు ఇచ్చెదరు.

నిర్ణీత దరఖాస్తు పత్రాలలోనే అభ్యర్థులు దరఖాస్తు చేయవలసివుండును. ఈ దరఖాస్తు పత్రాలను పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్రసర్కిల్, హైదరాబాద్-1 నుంచి పత్రానికి ఒక్కంటి దానికి 50 పైసలు చెల్లించి (షెడ్యూలు కాస్టులకు షెడ్యూలు ట్రైబ్‌లకు 12 పైసలు మాత్రమే) 10.4 1970 వరకు పొందవచ్చును పోస్టాఫీసు రశీదు (ఎ.సి.జి-67) రూపంలో మాత్రమే ఈ మూల్యమును చెల్లించవలసి వుండును. మనీఆర్డర్, పోస్టల్ ఆర్డర్ రూపంలో చెలించిన రుసుములు అంగీకరించబడవు దరఖాస్తు ఫారాలను సరపరా చేయునని పంపే రిక్విజిషన్‌తోపాటు స్వంతి చిరునామాంకల 22 సెం.మీ × 10 సెం.మీ పొడవుకల కవరును జతపర్చవలెను.

అవసరమైన పత్రాలతో జతపర్చిన దరఖాస్తు ఫారాలను పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్-1 చిరునామావారికి 14-4-70 నాడు కాని అంతకు ముందుకాని అందునట్లు పంపించవలెను.

ప్రభుత్వోద్యోగాలలోవున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను "పోస్టుమాస్టర్ జనరల్" ద్వారా పంపించవలెను తప్పులున్న దరఖాస్తు పత్రాలు, 14-70 తర్వాత అందిన దరఖాస్తుపత్రాలు తిరస్కరింపబడును

డిఎవిపి 710 (821)/69

టిబెట్‌లో మానవ హక్కులఉల్లంఘన

సమితి సంఘంలో భారత ప్రతినిధి ప్రస్తావన

ఐక్యరాజ్యసమితి, మార్చి 20 (పి.టిఐ.) టిబెట్ ప్రజలపట్ల చైనీస్ అధికారుల ప్రవర్తన గురించి ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ సమావేశంలో భారతదేశం ప్రస్తావించి. చైనా అనుసరిస్తున్న విధానాన్ని దక్షిణాఫ్రికా జాతి విచక్షణా విధానంతో పోల్చినది.

ముఖ్యంగా, పలప్రాంతాలు, పరాధీన మండలాలను దృష్టిలో ఉంచుకొని జాతి విచక్షణా విధానంతో సహా మానవ హక్కులు, ప్రాథమిక స్వాతంత్ర్యాల ఉల్లంఘన సమస్యపై కమిషన్ సమావేశంలో ఇన్సు పంపిణీలో భారతి ప్రతినిధి శ్రీ ఎన్ ఎన్ రఘూ ఈ విషయాన్ని ప్రస్తావనకు తెచ్చారు

టిబెట్ ప్రజల దురవస్థపై భారతదేశం నాదాన్ని అమెరికా, ఫిలిప్పైన్స్ గౌరవించాయి.

భారతదేశానికి టిబెట్ ప్రజలతో ప్రత్యేక సాన్నిహిత్యం ఉన్నందువల్ల తాను ఈ సమస్యను ప్రస్తావనకు తెస్తున్నానని శ్రీ రఘూ తమ ప్రసంగాన్ని ప్రారంభించారు.

టిబెట్ భూభాగంపై చైనా పార్టీ జోక్యాదికారాన్ని గుర్తిస్తూ భారతదేశం-చైనాలమధ్య జరిగిన ఒప్పందాలను టిబెట్-చైనాలమధ్య కుదురుతున్న ఒప్పందాలను. టిబెట్ సమస్యపై 1965లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ రఘూ తమ ప్రసంగంలో పేర్కొన్నారు

ఆ తీర్మానాన్ని, టిబెట్ ప్రజల విషయంలో మానవ హక్కుల ఉల్లంఘన మరింత అధికమైనదనీ, టిబెట్ జాతిని, స్వాతంత్ర్య, చరిత్ర, సంస్కృతులను సమూలంగా నాశనం చేయాలన్న చైనా దురుద్దేశానికి అనుగుణంగానే ఇదంతా జరిగిందని భారత ప్రతినిధి వివరించారు.

చైనాలో సాంస్కృతిక విప్లవం సాగుతున్న కాలంలోనే టిబెట్‌లో మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కువగా జరుగడం యాదృచ్ఛికమని శ్రీ రఘూ పేర్కొన్నారు

శ్రీమతులప్రెస్‌కబ్

భూపాలి, మార్చి 20 యుఎన్ఐ)

మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధానిలోని పత్రికా రచయితల భార్యలు ఒక సంఘాన్ని పెటుకొబోతున్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శ్యామ చరణ్ శుక్లా భార్య శ్రీమతి పద్మిని శుక్లా తమ నివాస గృహంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో పత్రికా రచయితల భార్యలు ఈ నిర్ణయం తీసుకున్నారు.

పత్రికా రచయితలకు సామాన్యంగా ఇంటి పనుల గురించి శ్రద్ధ ఉండదు. కనుక పత్రికా రచయితలు. పత్రికా సంపాదకులకోసం ప్రభుత్వం కేటాయించిన "పత్రికా భవన్"లో తమను ప్రవేశం లభించాలని వారు కోరారు. అలా చేసినట్లయితే పత్రికా రచయితల భార్యలకు తమ చిన్నపిల్లలను కలుసుకోవడానికి ఇప్పటికంటే ఎక్కువ అవకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.

ఈ సలహాను సమావేశానికి హాజరైన ఇతర పత్రికా రచయితల భార్యలు హర్షధ్వనులతో ఆమోదించారు

దీనితో దేశంలో తొలి "శ్రీమతుల ప్రెస్ క్లబ్" త్వరలో ప్రారంభం అవుతుంది

శ్రీమతి పద్మిని శుక్లా భర్త శ్రీ ఎస్. సి శుక్లా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కాకపూర్వం మహాకోశల్, అనే దినపత్రికకు సంపాదకులుగా ఉండేవారు ఆ పత్రిక యజమాని కూడా అయినే ఆ విధంగా శ్రీమతి పద్మిని ఒక పత్రికా రచయిత భార్య హోదాలో ఈ క్లబ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు.

ఎమ్.ఓ.ఎల్. పట్టభద్రుల సమావేశం

హైదరాబాదు, మార్చి 20

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎమ్.ఓ.ఎల్. పట్టభద్రుల సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెలలో [illegible] ఆదివారం స్థానిక పరిషత్ ప్రాచ్యకళాశాల భవనంలో జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యుడు శ్రీ పి. విశ్వనాథం అధ్యక్షత వహించారు జంటనగరాలలోని పట్టభద్రులేకాక నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్ జిల్లా వారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

సంఘ కార్యనిర్వాహక సభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ కె. కేశవాచార్య, ఉపాధ్యక్షులు శ్రీ వి.వి.కె సత్యనారాయణశర్మ, శ్రీ గులామ్ మొహీనుద్దీన్, కార్యదర్శి శ్రీ ఎమ్. నరసింహాచార్యులు, సహాయ కార్యదర్శి శ్రీ వి శ్రీనివాసాచార్యులు, కోశాధికారి శ్రీ పి భాష్యకారాచార్యులు, సభ్యులు శ్రీయుతులు కె గోవిందశర్మ, ఎస్. సుధాకరశర్మ, బి. రామనాథశర్మ, ఆర్. ఎల్. కామేశ్వరరావు పి. హెచ్. రాధాకృష్ణమూర్తి, కె విశ్వే, శ్రీమతి పి. హెచ్ వరలక్ష్మమ్మ.

విశ్వవిద్యాలయపు ఎమ్.ఎ పట్టభద్రులకు ఇచ్చేఅన్ని పదుపాయాలు ఎమ్.ఓ.ఎల్. వారికి కూడా విస్తరింపచేయాలనీ, ఎమ్ ఓ.ఎల్. పట్టభద్రులు పి. హెచ్. డి. పూర్తిచేయడానికై ఆంగ్లంలోనే పరీక్ష ఇచ్చే నిర్బంధం లేకుండా విశ్వవిద్యాలయం ఆమోదించాలనీ, ఎమ్.ఎ. పట్టభద్రులతోపాటు ఎమ్ ఓ.ఎల్. వారికి కూడా అన్నివిధములైన పదుపాయాలు కళాశాలలలో కల్పించాలనీ, ఇందుకు సంబంధించిన విజ్ఞాపన పత్రాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విద్యాశాఖ కార్యదర్శి, మొదలైనవారికి సమర్పించాలనీ సమావేశంలో తీర్మానించారు.

సమావేశం తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయ సిండికేటు సభ్యుడు శ్రీ దేవులపల్లి రామానుజరావును ప్రతినిధులు కలుసుకుని ఎమ్.ఓ.ఎల్. పట్టభద్రుల స్థితిగతులను వివరించారు.

యోగాసనాల ప్రదర్శనం

హైదరాబాదు, మార్చి 20

రవీంద్రభారతి ఆవరణలోని నాట్యవిద్యాలయంలో ఈ నెల 18వ తేదీ సాయంత్రం జరిగిన సభలో యోగాసన రత్నియశశ్శంత్ నిష్ణాత యోగాసనాలు. ప్రాణాయామం సూర్య నమస్కారాల ప్రాముఖ్యాన్ని ప్రస్తావించి వాటిపల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉపన్యాసం అనంతరం ఆయన యోగాసనాలు మొదలైనవాటినిప్రదర్శించారు

కేపు రాష్ట్ర దుకాణాల ఉద్యోగుల సమాఖ్య అత్యవసర సమావేశం

సికిందరాబాదు, మార్చి 20

రాష్ట్ర దుకాణాల ఉద్యోగుల సమాఖ్య అత్యవసర సమావేశం ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు రామగోపాల్ పేటలోని సమాఖ్య కార్యాలయంలో జరుగుతుందని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ ఒక ప్రకటన చేసారు.

నగరంలో చైతన్య మహాప్రభు జయంతి

హైదరాబాదు మార్చి 20

పత్రికా రంగంలోని శ్రీ చైతన్య గౌడీయమఠం అధ్యక్షుడైన ఈ నెల 22వ తేదిన శ్రీ కృష్ణ చైతన్య మహాప్రభు జయంతి ఉత్సవం జరుగుతుంది ఈ సందర్భంలో ఉదయం 5 గంటల నుండి 8 గంటలవరకు ప్రభాతఫేరీ, హరినామ సంకీర్తన, మధ్యాహ్నం భగవద్గీత హారతి పారాయణ కొనసాగుతాయి.

ఎన్నికల ఏర్పాట్లపై వరంగల్ అధికారుల చర్చలు

వరంగల్, మార్చి 20

రానున్న జనరల్ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించే విషయాన్ని చర్చించడానికై నిన్న జిల్లా రెవన్యూ అధికారుల సమావేశాన్ని కలెక్టరు శ్రీ పేరంగోపాల్ ఏర్పాటు చేసారు

ప్రశాంతి వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాలని అధికారులకు పిలుపునిచ్చారు

శాసన సభ్యులు శ్రీయుతులు విమలా దేవి, కె కిషన్‌రెడ్డి, తదితర జిల్లా రాజకీయ నాయకులు సమావేశానికి హాజరయ్యారు శ్రీ వేణుగోపాల్ జిల్లాకు సంబంధించిన వివిధ విషయాలను గురించి జిల్లా పత్రికా ప్రతినిధులతో చర్చించారు

మరి 148 మంది నక్సలైట్లపై కుట్రకేసు చార్జిలు

మజుందార్, సన్యాల్ వెంపటాపు సత్యం ప్రభృతులపై ఆరోపణలు

విజయవాడ, మార్చి 20 (యు,ఎన్ ఐ)

ప్రభుత్వాన్ని కూల ద్రోయడానికి కుట్రపన్నినట్లు 148 మంది నక్సలైట్లపై రాష్ట్రప్రభుత్వం అభియోగాలు మోపనది

శ్రీకాకుళం జిల్లాకుచెందినవారే అరెస్టుకేసులో అధిక సంఖ్యలో ఉన్నట్లు పార్టీతీర్పుకం మొదటిసారిగా జ్యుడీషియల్ మేజిస్ట్రేటుకు ఇటీవల సమర్పించిన ఎఫ్.ఐ.ఆర్ నుబట్టి తెలుస్తున్నది.

పశ్చిమబెంగాల్‌కు చెందిన చారూ మజుందార్, కానూసన్యాల్, సుశీల్ రాయ్‌చౌధరి కేరళకుచెందినహన్నన్ రాష్ట్రంలోని నక్సలైట్ నాయకుడు వెంపటాపు సత్యనారాయణ ప్రభృతులు అరెస్టుకేసులో ఉన్నారు.

రాష్ట్రంలోని ఈవిధమైన కుట్రకేసు రావడం ఇది రెండవది. విప్లవకమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రభృతులపై మొదటికేసు పెట్టిన విషయం పాఠకులకు విదితమే.

ప్రముఖ గిరిజన నాయకుడు శ్రీ వెంపటాపు సత్యనారాయణను రెండవ కుట్రకేసులో ప్రధాన నిందితునిగా పేర్కొన్నారు

శ్రీ సత్యనారాయణ ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారు

గుంటూరుజిల్లాగు తిరుకొండ గ్రామంలో గత సంవత్సరం మార్చిలో జరిగిన సమావేశానికి హాజరై చారు మజుందార్ "తుపాకీగొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందనే తన సిద్ధాంతాన్ని వివరి చారనీ కుట్రపన్నడానికే ఆ సమావేశం జరిగిందనీ ఎఫ్. ఐ ఆర్. లో పేర్కొన్నారు.

వికారాబాద్‌లో ఉపాధ్యాయుల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వికారాబాద్, మార్చి 20

వేతనాలలోన్యాయమైన హెచ్చింపు ఉద్యోగ పరిస్థితులలో సమానత్వాన్ని కోరుతూ ఇక్కడి ఉపాధ్యాయులు 17వ తేదీ నుండి కాలవిరామం లేండ సమ్మెను ప్రారంభించారు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ వాసుదేవం ఉపాధ్యాయుల సమ్మె వారి కోర్కెలను ప్రభుత్వం అంగీకరించే వరకు కొనసాగుతుందని తెలిపారు. వికారాబాద్‌లో విద్యార్థులు తరగతుల బహిష్కరణ ఉద్యమాన్ని కూడా మార్చి 9వ తేదీ నుండి ప్రత్యేక తెలంగాణ సాధనకు కొనసాగిస్తున్నారు.

విద్యార్థులు ఈ మధ్య మివన్ స్కూల్‌లో ప్రవేశించి దానిలోని విద్యార్థులను బాయ్‌కాట్ చేయమని కోరారు వికారాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉన్నది.

సరిగా నీటి సరఫరా జరగకపోతే నిరాహార దీక్ష

నగర డిప్యూటి మేయర్ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి

సికింద్రాబాద్, మార్చి 20

నీటి సరఫరా విషయంలో నిర్వహిస్తున్న ఇబ్బందులను త్వరగా తొలగించి, సికింద్రాబాద్ నీటి సరఫరాను వెంటనే మెరుగుపరచని పక్షంలో, ఏప్రిల్ మొదటి వారంలో తాను నిరాహార దీక్షకు తలపడక తప్పదని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వ్యాఖ్యానించారు రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలియజేసారు

నీటి సరఫరా అధికారుల నిర్వహణం గురించిన వివరాలను ఉపముఖ్యమంత్రి కోరటంవల్ల నీటి ఎద్దడి కారణంగా ప్రజలకు కష్టం ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తాగే నీరు లభించక పిల్లలు, పెద్దలు కొట్టుకుంటూ అల్లాడిపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఉకారాంగూడెం, పత్తిపల్లి, మంగళ తూర్పు మారేడుపల్లి ప్రాంతాలలోని బావులు అడుగంటాయి సికింద్రాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలో వారం రోజులకొకసారి నీరు వస్తున్నదని ఎవరికీ సరిపోవటంలేదని ఆయన పేర్కొన్నారు.

ఏప్రిల్ 11న రాష్ట్ర బుక అయ్యవార్ల సంఘ మహాసభ

ఆదిలాబాదు, మార్చి 20

లక్సెట్టిపేట తాలూకా మంచిర్యాలలో వచ్చే నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐదు రోజులపాటు రాష్ట్ర బుక అయ్యవార్ల సంఘ నిర్మాణ మహాసభ జరుగుతుందని సంఘ అధ్యక్షుడు శ్రీ అల్లాడి చంటయ్య (ఇందారం)కు పత్రికా ప్రకటన చేసారు.

ఎందువలన మోడర్న్ భారతదేశమంతటిలో మిక్కిలి పుష్టికర బ్రెడ్ అయినది?

ఎందువలనంటే, మోడర్న్‌లో ప్రోటీన్ యొక్క శ్రేష్ఠత, విటమిన్‌లు, మరియు ఖనిజములు ఉన్నాయి.



మోడర్న్ బ్రెడ్‌లో పుష్టికి, వృద్ధికి కావలసిన ప్రోటీను ఉన్నది

మోడర్న్ బ్రెడ్ గోధుమ పిండిలోని ప్రోటీనువలన ఎక్కువ పరిణతి కలుగునట్లు ప్రత్యేకంగా సమృద్ధము చేయబడినది.

మోడర్న్ బ్రెడ్ మీకు శక్తి ఇస్తుంది

మోడర్న్ బ్రెడ్ చురుకుగ తిరిగుటకు కావలసిన శక్తిని కలిగిస్తుంది.

మోడర్న్ బ్రెడ్ కన్నులను కరకరలాడుతూ, ఆరోగ్యంగ ఉంచే విటమిన్ ఏతో వర్ధకము గావింపబడినది

మోడర్న్ బ్రెడ్‌లో మీకు ఒక దినమంతటికి సరిపోవు విటమిన్ ఏ చేర్చబడియున్నది.

మోడర్న్ బ్రెడ్‌లో విటమిన్ బి1, బి2, నైయాసిన్ సమృద్ధిగా చేర్చబడియున్నది

మోడర్న్ బ్రెడ్‌లో ఉన్న బి విటమిన్‌లు నరములు ఆరోగ్యముగా ఉండుటకు, మంచి ఆకలికి, ఆరోగ్యమైన శరీర రాతువులకు అవశ్యకము.

మోడర్న్ బ్రెడ్‌లో ఆరోగ్యమైన రక్తము కొఱకు ఇనుము ఉన్నది

ఒక పెద్ద మోడర్న్ బ్రెడ్‌లో మీకు ఒక దినమంతటికి కావలసిన ఇనుములో 75% ఉన్నది.

మోడర్న్ మీ ప్రతిదిన భోజనములో ఒక భాగముగా ఉంచేటట్లు జాగ్రత్త తీసుకోండి. మోడర్న్ అనేక విధములుగా తినవచ్చును. మీ కుటుంబమునకు అత్యుత్కృష్టమైన దానినే ఇచ్చుట మీ బాధ్యతకాదా? వారికి ఈయండి మోడర్న్—లాభం మీదు.

మోడర్న్

భారతదేశమంతటిలో మిక్కిలి పుష్టికర బ్రెడ్

మోడర్న్ బేకరీస్ (ఇండియా) లిమిటెడ్
భారత ప్రభుత్వ ఉద్యమము
శాఖలుగల స్థలాలు: అహమ్మదాబాద్ · బెంగుళూర్ · బొంబాయి · కలకత్తా · కొచ్చిన్ · ఢిల్లీ · హైదరాబాద్ · కాన్పూర్ · మదరాస్

ASP/M-16

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 12

